ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.08.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బంగ్లాదేశ్ లో నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో నేడు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది.
2. వక్ఫ్ సవరణ బిల్లు – 2024ను ఈరోజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు. మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును ప్రవేశపెడతారు.
3. భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుసగా 9వ సారి కీలక వడ్డీ రేట్లను యధాతధంగా కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంది.
4. పశ్చిమబెంగాల్ పూర్వ ముఖ్యమంత్రి, ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బుద్ధ దేవ్ భట్టాచార్య ఈరోజు కలకత్తాలో మరణించారు.

---------

**BANGLADESH-GOVT**

బంగ్లాదేశ్ లో నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో నేడు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా 15 మంది ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. మూడు, నాలుగురోజుల్లో దేశంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని వకార్ ఆశాభావం వ్యక్తం చేశారు. హింసాత్మక ఘటనలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రిజర్వేషన్ల వివాదంతో మొదలైన ఆందోళన ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామాతో సద్దుమణిగింది.

- ఎన్ ఎస్ డి

**LS - WAQF BILL**

వక్ఫ్ సవరణ బిల్లు – 2024ను ఈరోజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు. మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ చట్టం 1995 సవరణలు ప్రతిపాదిస్తూ ఈ బిల్లును ప్రవేశపెడతారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డుల అధికారాలు, కార్యకలాపాలు, వక్ఫ్ ఆస్థుల సర్వేల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ఉద్దేశ్యంతో ఈ చట్టానికి సవరణ చేయడానికి ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారు. ఇదిలావుండగా ఈ బిల్లును ప్రవేశపెట్టేముందు ఈ బిల్లు ద్వారా ప్రభావితమయ్యే సంస్థలతో ప్రభుత్వం చర్చలు జరపాలని కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు ప్రమోద్ తివారీ అన్నారు. ప్రభుత్వం ఈ చట్టంపై అఖిల పక్షాల నుంచి సూచనలు పొందడానికి ఒక సమావేశం ఏర్పాటు చేసి వుండాల్సిందని అన్నారు. కాగా పార్లమెంట్ వెలుపల సమాజ్ వాదీ పార్టీ సభ్యుడు మాట్లాడుతూ – ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టినపుడు తమ పార్టీ వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ బిల్లును మరింత పరిశీలించేందుకు, మరికొన్ని సిఫార్సుల కోసం పార్లమెంట్ స్థాయీ సంఘానికి పంపించాలని ఎన్సీపీ (శరద్ పవార్) సభ్యురాలు సుప్రియా శూలే డిమాండ్ చేశారు.

- ఎస్ ఎస్ డి

**LS- RS BILLS LISTED**

విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లు, 2024 నేటి లోకసభ సభా వ్యవహారాల్లో పరిశీలన ఆమోదం కోసం ప్రవేశపెడతారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లు విపత్తు నిర్వహణ చట్టం, 2005ని సవరణ కోసం ప్రవేశపెడతారు. నేటి రాజ్యసభ వ్యవహారాలలో, రెండవ ద్రవ్య వినిమయ బిల్లు, 2024 మూడవ జమ్మూ, కాశ్మీర్ ద్రవ్య వినిమయ బిల్లు, 2024 పరిశీలన కొరకు, తిరిగి పంపడం కోసం ప్రవేశపెడతారు.

- ఎస్ ఎస్ డి

**PREZ - VISIT**

న్యూజిలాండ్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి మావోరీ సంస్కృతి సాంప్రదాయాలలో గొప్ప స్వాగతోత్సవం లభించింది. వెల్లింగ్టన్‌లోని ప్రభుత్వ భవనంలో గవర్నర్ జనరల్ డేమ్ సిండి

కిరో ఆమెకు హాంగీ సంప్రదాయంలో స్వాగతం పలికారు. స్వాగత కార్యక్రమం తర్వాత, రాష్ట్రపతి ముర్ము తకినా కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన న్యూజిలాండ్ అంతర్జాతీయ విద్యా సదస్సులో ప్రసంగించారు, అక్కడ మావోరీ సంస్కృతిని విద్యా పాఠ్యాంశాల్లో సమ్మిళితం చేసినందుకు న్యూజిలాండ్ ప్రభుత్వాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు. జాతీయ విద్యా విధానం 2020లో భారతీయ విద్యా వ్యవస్థలో బహుళ విభాగాల్లో విద్యా విధానం  అమల్లోకి వచ్చిందని ద్రౌపది ముర్ము అన్నారు. కాగా రాష్ట్రపతి వెల్లింగ్టన్ రైల్వే స్టేషన్ ఎదుట గల లాన్ లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ముర్ముతో పాటు కేంద్ర సహాయమంత్రులు జార్జ్ కురియన్, లోక్ సభ సభ్యులు జుగల్ కిషోర్ శర్మ, సామిత్రాఖాన్ కూడా ఉన్నారు.      అనంతరం రాష్ట్రపతి ముర్ము  ఉప ప్రధాని విదేశాంగ మంత్రి విన్‌స్టన్ పీటర్‌స్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు.

\- ఎస్ ఎస్ డి

## RBI-POLICY (EARLY)

భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుసగా 9వ సారి కీలక వడ్డీ రేట్లను యధాతధంగా కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్య పరపతి విధానం రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆర్ బి ఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ ప్రకటించారు. దీంతోపాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ – ఎస్ డి పి రేట్ 6.25 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు 6.7 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించారు. కాగా ఆర్బీఐ ద్రవ్యవిధాన కమిటీ ఈ నెల 6, 7, 8 తేదీలలో సమావేశమైంది. తదుపరి సమావేశం అక్టోబర్ 7 నుంచి 9 వ తేదీ దాకా జరగనున్నది.

\- ఎస్ ఎస్ డి

### BRITAIN & EGYPT -AIRLINES ADVISORY

తీవ్ర ఉద్రిక్తతల నెలకొని ఉన్న నేపధ్యంలో ఇరాన్  లెబనాన్ గగనతలాన్ని ఉపయోగించ వద్దని బ్రిటన్  ఈజిప్ట్ తమ విమానయాన సంస్థలను కోరాయి. ఉగ్రవాద సమూహాలైన హమాస్ ,  హిజ్బుల్లా  సంస్థల ముఖ్య నాయకులను ఇజ్రాయిల్ హతమార్చిన తర్వాత ఈ

ప్రాంతంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇరాన్, లెబనాన్ గగనతలాన్ని వినియోగించ వద్దని ప్రపంచవ్యాప్తంగా అనేక విమానయాన సంస్థలు తమ విమాన ప్రయాణ వేళలను సవరించగా, అదే సమయంలో ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలకు విమాన సేవలను కూడా నిలిపివేస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కి వెళ్లే తమ విమానాలను జూలై 31న రద్దు చేసిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ తమ విమాన సేవలను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు తెలిపింది.

- ఎస్ ఎస్ డి

**ISRO-SPACE I DAY**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపరిశీలన ఉపగ్రహాన్ని అంతరిక్షంలో కక్ష్యలోకి ప్రవేశపెట్టనుంది. చిన్న తరహా ఉపగ్రహ వాహక నౌక సహాయంతో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9.17 గంటలకు శ్రీహరికోట నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. ఈ ఉపగ్రహ వాహక నౌక శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధన కేంద్రం నుండి మూడవది చివరిది అయిన రాకెట్ ప్రయోగం చేస్తుంది. SSLV D3 రాకెట్ భూపరిశీలన ఉపగ్రహం EoS 08 ను భూమి అతి దగ్గర కక్ష్యకు పంపుతుంది. EoS 08 విపత్తులను పసిగట్టడానికి ఉపయోగపడే అధునాతన పేలోడ్‌లను కలిగి ఉంటుంది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను పసిగట్టడం, అగ్ని ప్రమాదాలు వరదలు సంభవించే అవకాశాలను కనిపెట్టడం అతి నీల లోహిత కిరణాల రేడియో ధార్మికతను కొలవడానికి ఉపగ్రహం ఉపయోగపడుతుంది ISRO అభివృద్ధి చేసిన ఈ చిన్న ఉపగ్రహ వాహక నౌక తక్కువ ఖర్చుతో తయారవటమే కాకుండా, తక్కువ టర్న్ అరౌండ్ సమయాన్ని కలిగి ఉంటుంది.

ఎస్ ఎస్ డి

**WB-FORMER CM DIED**

పశ్చిమబెంగాల్ పూర్వ ముఖ్యమంత్రి, ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బుద్ధ దేవ్ భట్టాచార్య ఈరోజు కలకత్తాలో మరణించారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. ఆయన

గత కొన్ని రోజులుగా పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన 2000 నుంచి 2011 వరకూ 11 సంవత్సరాల పాటు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారు. జ్యోతిబసు తర్వాత ఆయన ఆ పదవిలో కొనసాగారు.

- ఎన్ ఎస్ డి

**J&K-SKICC**

కోవిడ్-19 మహమ్మారి తర్వాత దేశంలో దేశీయ పర్యాటక రంగం పుంజుకుందని, దేశవ్యాప్తంగా పెరుగుతున్న పర్యాటకుల సంఖ్యకు అనుగుణంగా పర్యాటక పరిశ్రమ సిద్ధం కావాలని కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జమ్మూ కాశ్మీర్లోని శ్రీనగర్‌లోన షేర్-ఐ-కశ్మీర్ అంతర్జాతీయ సమావేశ కేంద్రం (SKICC)లో నిన్న ఏర్పాటు చేసిన టూరిస్ట్ గైడ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 25వ వార్షిక జాతీయ సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పర్యాటకం గురించి మాట్లాడుతూ, మహమ్మారి ముగిసినప్పటి నుండి కాశ్మీ ప్రాంతానికి 15 శాతానికి పైగా పర్యాటకుల తాకిడి పెరిగిందని చెప్పారు.

- ఎన్ ఎస్ డి

**MARKET**

భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద అభివృద్ధి చెందిన మార్కెట్లలో ఒకటని శామ్ సంగ్, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, వైస్ ఛైర్మన్ జోంగ్ హి హన్ అన్నారు. మంగళవారం ఆయన నోయిడాలోని తమ కంపెని సందర్శన సందర్భంలో మాట్లడారు. భారత్ తమకు చాలా అవకాశాలు కల్పిస్తోందని, భారత్ లో పెట్టుబడులు పెట్టడానికి తమ కంపెనీ మొదటి వరుసలో ఉందని, తమ నోయిడా ఫ్యాక్టరీలో ఒక్క భారత్ కే కాక, ప్రపంచదేశాలకు అవసరమైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తయారవుతున్నాయని అన్నారు.

పిఎన్

## REV. PARIS OLYMPICS

పారిస్ ఒలింపిక్స్ లో భాగంగా జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా మరోసారి చరిత్ర సృష్టించే లక్ష్యంతో నేడు బరిలోకి దిగనున్నారు. ఈ సాయంత్రం జరిగే ఒలింపిక్స్ కాంస్య పతక పోరులో భారత పురుషుల హాకీ జట్టు స్పెయిన్‌తో తలపడనుంది. పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్‌లో రెజ్లర్ అమన్ సెహ్రావత్ బరిలోకి దిగనున్నారు. మహిళా రెజ్లర్ అన్షు మహిళల 57 కిలోల ఫ్రీస్టైల్‌లో పోటీ పడతారు.

ఎస్ ఎస్ డి

## RASHTRIYA VIGYAN PURASKAR

శాస్త్ర, సాంకేతిక రంగాలలో అత్యున్నత గుర్తింపుగా పరిగణించే రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇస్రో-చంద్రయాన్ 3 బృందానికి అంతరిక్ష శాస్త్రం, సాంకేతికతకు చేసిన కృషికి విజ్ఞాన్ టీమ్ అవార్డును ప్రదానం చేస్తారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. పద్మనాభన్ బయోలాజికల్ సైన్సెస్‌లో విజ్ఞాన రత్న అవార్డుకు ఎంపికయ్యారు.

ఎస్ ఎస్ డి

## TELANGANA-MEDICAL RECRUITMENT (attn. Metro Hyderabad)

తెలంగాణలో, హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ (OGH), గాంధీ జనరల్ హాస్పిటల్స్ (GGH) రెండింటికీ కాంట్రాక్టు ప్రాతిపదికన 235 మంది వైద్యుల నియామకానికి ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు, ట్యూటర్ల పోస్టుల భర్తీకి నియామకాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డి.రాజనర్సింహ తెలిపారు. వాక్-ఇన్ ఇంటర్వ్యూల ద్వారా నియామకాలు జరుగుతాయి. నియామకాలు వేగవంతం చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి డి.రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

- ఎస్ ఎస్ డి

**WB-FORMER CM DIED**

Former West Bengal Chief Minister, Buddhadeb Bhattacharya passed away in Kolkata at the age

of 80 today. He was suffering from various ailments.<><>

**PARL - OPPOSITION**

The Members of Parliament from opposition parties today protested outside Parliament over the price rise of onions and Potato. The MPs also demanded to provide legal guarantee of MSP to the farmers for their produce. Shiv Sena (UBT) MP Priyanka Chaturvedi, Trinamool Congress MP Derek O'Brien, RJD MP Manoj Kumar Jha, Congress MP Promod Tiwari and NCP (Sharad Pawar) MP Supriya Sule among others took part in the protest. <><>

**LS - WAQF BILL**

The Waqf (Amendment) Bill, 2024 is scheduled to be introduced in the Lok Sabha today. Minority Affairs Minister Kiren Rijiju will move the Bill to further amend the Waqf Act, 1995. The bill seeks to address issues related to the powers and functioning of the State Waqf Boards as well as registration and survey of waqf properties. Meanwhile, Congress MP Pramod Tiwari said, the government should speak to the institutions of those who are directly affected by the bill. He said, the Centre should have called an all-party meeting and taken suggestions from opposition over the legislation. Talking to media outside Parliament, Samajwadi Party MP Rajeev Kumar Rai said that his party will oppose the introduction of the Bill.

NCP (Sharad Pawar) MP Supriya Sule demanded that the bill should be sent to the standing committee for further scrutiny and more recommendations. On the other hand, BJP has asserted that the legislation has been brought to provide justice to the minorities who have been harassed as there were several complaints of poor minorities that their properties were taken by the Waqf boards. Talking to media outside Parliament,  Party MP Sanjay Jaiswal alleged that Congress had allowed to harass poor minorities through Waqf Board Act.

**DAY RBI-MONETARY POLICY**

The Reserve Bank of India today decided to keep the policy repo rate unchanged at 6.50 per cent for the ninth time in a row. Consequently, the standing deposit facility (SDF) rate remains at 6.25 percent and the marginal standing facility (MSF) rate and the Bank Rate at 6.75 per cent. The MPC also decided by a majority of 4 out of 6 members to remain focused on withdrawal of accommodation to ensure that inflation progressively aligns to the target, while supporting growth. These decisions are in consonance with the objective of achieving the

medium-term target for consumer price index (CPI) inflation of 4 per cent within a band of plus or minus two per cent, while supporting growth. The Monetary Policy Committee (MPC) met on 6th, 7th and 8th August. The next meeting of the MPC is scheduled for October 7 to 9, 2024.

**RBI-POLICY (EARLY)**

The Reserve Bank of India today decided to keep the policy rate unchanged for the ninth time in a row. The rate increase cycle was paused in April last year after six consecutive rate hikes, aggregating to 250 basis points since May 2022. Announcing the third bi-monthly monetary policy for the current financial year, RBI Governor Shaktikanta Das said the Monetary Policy Committee (MPC) has decided to keep the repo rate unchanged at 6.5 per cent. Consequently, the Standing Deposit Facility (SDF) rate remains at 6.25 percent and the Marginal Standing Facility (MSF) rate and the Bank Rate at 6.75 per cent. Mr Das said, MPC also decided by a majority of 4 out of 6 members to remain focused on withdrawal of accommodation to ensure that inflation progressively aligns to the target, while supporting growth.

**WB-FORMER CM DIED**

Former West Bengal Chief Minister, Buddhadeb Bhattacharya passed away in Kolkata at the age of 80 today. He was suffering from various ailments.<><>

**DAY PREZ - NEW ZEALAND VISIT**

President Droupadi Murmu paid floral tribute at the statue of Mahatma Gandhi in the front lawn of Wellington Railway station. She was accompanied by Governor General, Dame Cindy Kiro, Minister of State George Kurian, Lok Sabha MPs Jugal Kishore Sharma and Saumitra Khan .

**J&K-SKICC**

Union Minister of Culture and Tourism Gajendra Singh Shekhawat presided over the 25th Annual National Convention of Tourist Guides Federation of India organized at the Sher-i-Kashmir International Convention Centre (SKICC) in Srinagar yesterday.

Speaking on the occasion, Mr. Shekhawat said that India has witnessed a boom in domestic tourism post Covid-19 pandemic and the tourism industry as a whole needs to prepare itself for the growing volume of tourists across the country.

Talking about tourism in Kashmir, the Union Minister said, the region has witnessed more than 15 percent increase in the number of footfalls since the end of the pandemic. He made a

mention of lavender cultivation in south Kashmir and said that more than 2.5 million people have visited the Valley in the recent past just to catch a glimpse of this.

**BRITAIN & EGYPT -AIRLINES ADVISORY**

Britain and Egypt have asked their airlines to avoid Iranian and Lebanese airspace amid growing fears of a possible broader conflict in the region after the killing of senior members of militant groups Hamas and Hezbollah. Britain's advisory to its airlines to avoid Lebanon's airspace came hours after Egypt instructed all of its airlines to avoid Iran's airspace early this morning. Many airlines globally are revising their schedules to avoid Iranian and Lebanese airspace while also calling off flights to Israel and Lebanon.

U.S.-based United Airlines said yesterday, its flights to Tel Aviv, which were paused on July 31 due to security concerns, remained suspended.

**LS- RS BILLS LISTED**

The Disaster Management (Amendment) Bill, 2024 is listed for consideration and passing in today's business of Lok Sabha. Union Home Minister Amit Shah will move the Bill. The bill seeks to amend the Disaster Management Act, 2005. In today's business of Rajya Sabha, The Appropriation (No. 2) Bill, 2024 and The Jammu and Kashmir Appropriation (No.3) Bill, 2024 are listed for consideration and return.

**RBI-MONETARY POLICY**

The Reserve Bank of India (RBI) Governor Shaktikanta Das will announce the bi-monthly Monetary Policy today. The RBI’s Monetary Policy Committee (MPC) began its 3-day bi-monthly policy meeting on 6 August. The RBI has kept the repo rate unchanged in the previous eight policy reviews since February 2023.

**PREZ - VISIT**

"The rich traditional Maori culture was on display at the Ceremonial welcome accorded to President Droupadi Murmu. Governor General Dame Cindy Kiro welcomed her in the Hongi tradition after the lively haka performace at the sprawling lawns of the Government House in Wellington. After the welcome ceremony, President Murmu addressed the New Zealand International Education conference at the Takina Convention centre where she commended the New Zealand government for incorporating Maori culture into academic curriculum. She said that National Education Policy 2020 has brought in the multidisciplinary approach into Indian

Education system. President Murmu will hold a bilateral meeting with the Deputy Prime Minister and Foreign Minister Winston Peters later in the day.

**ISRO-SPACE I DAY**

The Indian Space Research Organisation, ISRO will celebrate this Independence Day in space by launching an Earth Observation Satellite into orbit. The Small Satellite Launch Vehicle will be used to launch the satellite on August 15th at 9.17 am from Sriharikota. More from our Correspondent: (V/C-SUDHINDRA) "The Small Satellite Launch Vehicle developed by ISRO will have its third and final demonstration flight on August 15 from the spaceport in Sriharikota. SSLV D3 rocket will launch Earth Observation Satellite EoS 08 to Low Earth Orbit. EoS 08 carries advanced payloads useful for disaster monitoring, remote sensing, fire and flood detection and UV radiation measurement. The Small launch vehicle developed by ISRO can be produced at low cost, has low turnaround time, can accommodate multiple micro satellites and can be launched on demand in less time with minimal infrastructure requirements. It can carry a 500 kg satellite to a 500 kms orbit. Once the demonstration flight is successful, it will be transferred to the private sector for production. Sudhindra, Akashvani News, Bengaluru."

**TELANGANA-MEDICAL RECRUITMENT (attn. Metro Hyderabad)**

In Telangana, the health department has issued a notification for the appointment of 235 doctors on a contractual basis for Osmania General Hospital (OGH) and Gandhi General Hospitals (GGH), both in Hyderabad. State Health Minister D. Rajanarsimha, informed that the hiring will be done for the positions of professors, associate professors, assistant professors, senior resident doctors, and tutors. At Osmania Hospital, 175 vacancies will be filled including eight professors, 23 associate professors, 111 assistant professors and 33 senior resident doctors. At Gandhi Hospital, three professors, 29 assistant professors, 29 senior resident doctors and four tutor positions have been invited, making total appointments to be 60. The appointments will be conducted through walk-in interviews. The Minister has instructed officials to expedite the appointments.

**BANGLADESH UPDATES**

Bangladesh Army today requested the country's people to contact the nearest army camp if anyone faces any sabotage activities, violence and death threats. In a press statement, the Inter-Services Public Relation Directorate,ISPR said, Members of Bangladesh Army remain deployed to ensure the safety of public lives, properties and important government installations considering the current situation. ISPR provided some mobile phone numbers to contact them.

**REV. PARIS OLYMPICS**

At the Paris Olympics, reigning Olympic and World Champion Javelin thrower Neeraj Chopra will aim to defend his title and make history once again tonight. Indian Men's Hockey team will face Spain in the Olympics bronze medal match this evening. Indian fans will also be keeping a close watch on the wrestling area where India's lone male wrestler Aman Sehrawat will be getting onto the mat in the men's 57 kg freestyle this afternoon. Woman wrestler Anshu will also be in action in the women's 57 kg freestyle. In an unfortunate event for India at the Paris Olympics yesterday, Vinesh Phogat was disqualified from the 50kg freestyle wrestling for being overweight by a few grams, after she stormed into the final. Vinesh has filed an appeal in Court of Arbitration for Sport against the decision. She has asked for a joint Olympic silver to be given to her. Indian Weightlifter S. Mirabai Chanu finished 4th in the Paris Olympics in the women's 49kg final. 2020 Tokyo silver medallist Chanu, who is the world record holder for clean and jerk, was not able to pull off her Tokyo heroics yesterday. She finished with a score of 199 kg after the conclusion of the two phases of the competition. Her personal best is 205 kg which she lifted in the 2020 Asian Championship. India's top distance runner Avinash Sable could not keep up the pace and finished 11th in the men's 3000m steeplechase which was won by Soufiane El Bakkali of Morocco in a season's best time of 8 minutes 06.05 seconds at the Paris Olympics yesterday.

-

**RASHTRIYA VIGYAN PURASKAR**

The Government has announced the Rashtriya Vigyan Puraskar, one of the highest recognitions in the fields of science, technology, and innovation in India. The objective of the Rashtriya Vigyan Puraskar is to recognize the notable and inspiring contributions made by scientists, technologists, and innovators, either individually or in teams, across various fields of science, technology, and technology-led innovation. The ISRO-Chandrayaan 3 Team will be awarded the Vigyan Team Award for their contributions to space science and technology. Former Director of the Indian Institute of Science, Professor G. Padmanabhan, has been selected for the Vigyan Ratna Award in biological sciences. The Vigyan Ratna Award recognizes lifetime achievements and contributions in any field of science and technology. Anandharamakrishnan C, Umesh Varshney, Bhim Singh, Adimurthi Adi, Syed Wajh Ahmad Naqvi, Sanjay Behari, and Rahul Mukherjee are among those selected for the Vigyan Shri Award.The awardees nominated for the Vigyan Yuva Award include Dr. Bappi Paul, Dr. Abhilash, Radha Krishnan Mahalakshmi, Purabi Saikia, Digendranath Swain, Prabhu Rajagopal, and Prashant Kumar.The award ceremony for all categories will be held on 23rd of this month, in conjunction with National Space Day.

-